# సమస్య

**శ్రీమతి టి. సావిత్రి**

సావిత్రి చాల చురుకైన పిల్ల. తల్లి దండ్రులంటే చాల అభిమానం. అందులో తల్లంటే అంతులేని ఆదరణ. సామనఛాయ. అంత రూపసి కాదు. వయసు వచ్చినకొలది బాగ తేలింది. ఎక్కువగా చదువుకోలేదు. తెనుగు వ్రాయ, చదువ కలదు. ఛాందస కుటుంబంలో పుట్టింది. నవీన యువతు లందరివలె సరదాగా ఉండాలని కోరిక. కాని యెలా సాగుతుంది? సినీమా లన్నా, సినీమా పాట లన్నా యెక్కువ సరదా.

సావిత్రికి 8వ యేటనే దగ్గర సంబంధంలో ఇచ్చి తల్లిదండ్రులు వివాహంచేసి వారి బాధ్యత తీర్చుకున్నారు. సావిత్రికి వివాహం బాధ్యతేం తెలుసు! పెళ్ళంటే పల్లకీలో ఊరేగడం, తలంబ్రాలు పోసుకోడం, పూలబంతు లాడటం, సొమ్ములు పెట్టుకోడం, కొత్తగుడ్డలు కట్టుకోడం అనే భావం. అవి శారదా బిల్లురోజు లవడంచేత పాపం సావిత్రికి ఆ మోజు కూడ తీరింది కాదు. అయిన సంబంధం కాబట్టి పిల్లవాడికి కట్నం లేదు, పిల్లకు సొమ్ము లేదు. ఎలాగో పెళ్ళి అయిపోయిం దనిపించుకోడంతో సరిపోయింది.

ఊహ తెలిసినదగ్గరనుంచి తన భర్త చదువుకున్నవాడైతే బాగుండు, నవనాగరీకుడైతే బాగుండు అని సావిత్రి కలలు కంటం మొదలిడింది. కాని సావిత్రి భర్త వెంకట్రావుకు చదువుసంధ్య లబ్బలేదు. రోతగా ఉంటంచేత అతని ఉనికి సావిత్రి మనసును ఆకర్షించ లేకపోయింది. పైగా సావిత్రి బస్తీపడుచు.

కొన్నాళ్ళకు సావిత్రికి కార్యం చేశారు. ఆ మూడు రాత్రులు యెలా గడుస్తాయా అన్నట్లు భార్యాభర్తలు గడిపారు. దొంగలాగ యెలాగో బయటపడ్డాను భగవంతుడా అని వెంకట్రావు నాలుగో రోజున తన వూరు వెళ్ళాడు. ఆనాటి నుంచి సావిత్రికి జీవితంమీద విరక్తి కలిగింది. ఒంటరిగా విచారిస్తూ, తనను తాను నిందించుకుంటూ, బ్రతికి యేమి లాభమని అప్పుడప్పుడు విరక్తిని బయటికి వెళ్ళగ్రక్కుతూ మాట్లాడుతుండేది. కాని ఈమె గొడవ ఎవరికి పడుతుంది!

రోజులు, నెలలూ, సంవత్సరాలు గడుస్తున్నాయి. వెంకట్రావు మామగారింటికి రాడు, సావిత్రి అత్తగారింటికిపోదు. ఒకవేళ వెంకట్రావువచ్చినా అటొచ్చి ఇటు పోవడమేగాని పట్టుమని ఒక్కరోజన్నా వుండడం లేదు.

సావిత్రి యెప్పుడన్నా పేరంటానికిగాని, సినీమాకుగాని వెళ్తుంటే అమ్మలక్కలంతా చేరి "చూశావుటే! ఇది అత్తగారింటికి వెళ్ళదా యేమిటి," అని "మొగుడు గిట్టడా యేమిటే!" అనిఇంకా యేమేమో అంటుండేవాళ్లు. ఆ మాటలు విన్నప్పుడల్లా సావిత్రి చాల బాధపడటమేగాక వెంటనే ఇంట్లోకివెళ్లి వొంటరిగా యేడుస్తుండేది. ఒకొక్కప్పుడు "పాడు ప్రపంచం కష్టంలో సహాయం చాతగాకపోయినా రాళ్ళు వెయ్యడంలో మాత్రం ముందంజవేస్తుంది" అని అనుకునేది.

సావిత్రికి వేలు విడిచిన మేనమామ కొడుకు సుందరరావు. అతను తరుచుగా వీళ్లింటికి వస్తుండేవాడు. బి. యె ప్యాసయి యేదో కంపెనీలో నౌకరి. మంచి తెలివితేటలు, పలుకుబడి, కలవాడు. జాలిగుండె. యవరికైనా కష్టాల్లో తన చేతనైనంతగా ఆదుకుంటుండేవాడు. సావిత్రి కుటుంబానికికూడ మంచి చెడ్డల్లో ఆదుకుంటుండేవాడు. అందుచేత వాళ్ళందరికి ఇతనంటే ఎక్కువ అభిమానం. వాళ్ళింటికి సుందరరావు వచ్చినప్పుడల్లా సావిత్రి నవ్వుముఖంతో కొంటెప్రశ్నలు వేసి ఎగతాళి పట్టిస్తుండేది.

సుందరరావు సావిత్రి ముఖంలో అనేకసార్లు విచారం, నిస్పృహా గ్రహించాడు. దీనికి కారణం యేమై యుంటుందా, తాను చేసే సహాయం ఉందా అని ఆలోచనలో పడ్డాడు. కాని తెలుసుకోడం యెలా? అడుగుదాం: "అంతరంగిక విషయాలు అడగటమెలా? యవరు చెబుతారు? అయినా సావిత్రినే అడిగితే యేఁ? ఆమెను యేమని అడగాలి? అడిగితేమాత్రం సాంప్రదాయ కుటుంబంలోని పిల్ల అంత సులభంగా బయటపడుతుందా? అసలు ఈ విషయం హెచ్చరించడమెలా? ఆమె యేవిధంగా అర్థంచేసుకుంటుందో? "ఇంతకూ ఒంటరిగా అవకాశం దొరకాలిగా? ఇంటినిండా బలగం దొరకడమెలా? బయట? అమ్మయ్యో! బైటే! పరాయి పిల్లతో పరాయి మగాడు రోడ్డుమీద మాట్లాడితే లోకులు నిందోపనిందలల్లి అల్లరి పాలు చేయరే? సహాయం చెయ్యలేక పోగా అల్లరి పాలు చేయడం కాదే?" అని యేమేమో ఆలోచిస్తుండేవాడు.

ఇలా కొన్ని నెలలుగడిచాయి. సుందరరావుకు భయం తీరలేదు. అవకాశమూ దొరకలేదు. ఒకరోజు సుందరరావు వాళ్లింటికి వెళ్లాడు. తండ్రిబజారుకు వెళ్ళాడు. మిగతా వాళ్లంతా గుళ్లోపురాణం వింటానికి వెళ్ళారు. సావిత్రిమాత్రం ఒంటరిగా బయట అరుగుమీద కూర్చుంది.

సుందరరావును చూడడంతోనే, లేచి 'గుడ్ నైట్ బావగారూ' యేదో దోవతప్పి వచ్చారే" అంది.

సుందరరావు "అమ్మ నాన్న వాళ్ళే ఇంట్లో లేరా?"

సావిత్రి : 'లేరు'

సుందర : లోపలికి పోదాంపద'

సావిత్రి : "యెందుకూ?"

సుం : "అయితే మీ ఇంటి మర్యాద ఇంతేనా?. వచ్చినవాళ్లను రోడ్డుమీద నిలవబెట్టి మాట్లాడటమా ?

సావి : "లేదులే బావా, లోపలికి రా"

ఇద్దరులోనికి వెళ్ళారు.

సావిత్రి : "కూర్చీలో కూర్చోబావా"

సుందరరావు పడకకుర్చీలో కూర్చున్నాడు. సావిత్రి కొంచెం దూరంగా గడపమీద కూర్చుంది.

సుం : "సావిత్రీ యేం సంగతులు?"

సావి : "యేమున్నాయి. అన్నీ అనుభవం గలవాడివి నీవే చెప్పాలి."

సుం : "సావిత్రీ యెప్పుడూ యేదో విచారంగా వుంటావు?"

సావి : "యేదో సినీమాలో అన్నట్లు యెలా చావడమా అని."

సుం : "యెందుకమ్మా అంత విరక్తి?"

సావి: "బ్రతికి ఎవరిని ఉద్ధరించడం?"

అంటూ సుందరరావువంక దీనాలాపంగా చూచింది.

సుందరరావు ఆమెవంక చూచాడు. ఆమె మనస్సులో భరించరాని సంఘటన యెంత వుందో అనుకున్నాడు. అతనికి అంతులేని జాలి కలిగింది.

ఇంతలో తల్లిదండ్రులు ఇంట్లోకి వచ్చారు. సుందరరావు యేవో కబుర్లు చెప్పి మళ్ళీ వస్తానని వెళ్ళిపోయినాడు. అప్పటి నుంచీ సుందరరావుకు ఆమె మనస్సు యేమిటో కనుక్కోవాలని పట్టుదల ఎక్కువైయింది. అనేక వూహాలు పన్నాడు. ఒక్కటీ సాగేలాగున కనబడలే. అనేక విధాల మథనపడ్డాడు. పాలుపోలే. తల్లిదండ్రులను అడుగుదామా అనుకున్నాడు. "వాళ్ళెంత వాళ్ళు చెబితే సరిపోయింది గాని అడిగితే అది యేం అనుమానానికి కారణమాతుందో!"

సుందరరావు వెళ్ళిందగ్గరనుంచి అతని మీద ఒక విచిత్రమైన అనురాగం యేర్పడింది తనలో. "సుందరరావు చాల మంచివాడే. అందరికి ఉపకారే! నాకేమన్న సాయపడతాడా? అయినా ఇందులో నాకాయన చేసే సాయమేముంది? నా కర్మానికి ఆయన యేం చేస్తాడు? నేను ఇలా చావవలసిందే గాని బ్రహ్మదేముడు కూడ సాయం చేయలేడు. దేముడు - పాడు దేవుడు - అసలున్నాడా? ఉంటే నా జీవితంలో సంతోషం మొలకెత్తించమనూ చూదాం?—ఆయన చేతగాదు గదా, ఆయన తాతతరం గాదు—వట్టి దద్దమ్మ. యెవరికోసం నేను జీవించడం? సుఖం సంతోషం లేని జీవనంవల్ల ప్రయోజనం? జంతువులు బ్రతకండల్లే! - చెట్లు పెరగడంలే-! వాటికి నాకు భేదం!" అనుకుని చింతించింది.

ఇంతలో తల్లివచ్చి "యేమే ఇంట్లో నీళ్ళచుక్క లేకపోతే అలా మొద్దులాగ కూర్చున్నావు! అంది. వెంటనే లేచి వెళ్లి ఇంట్లోకి పట్టిన నీళ్ళతోటి కుమ్మరించింది.

"అన్నానికి రావే" అందితల్లి.

"ఆకలిలేదమ్మా" అంది సావిత్రి.

"అదేమిటే? రాత్రికూడ తినలేదు. ఇప్పుడు పొద్దెక్కయింది ఇంకా ఆకలి లేదంటావు? కొద్దిగా తిందు గానిలే" అంది తల్లి. "తరవాత తింటానులే" అంది సావిత్రి.

మర్నాడు సుందరరావు వచ్చాడు. ఒకరి వంక వకరు చూచుకున్నారు. ఒకరి నొకరు పలకరిస్తే బాగుండు ననుకున్నారు. ప్రతి రోజు సుందరరావు వస్తే బాగుండునని సావిత్రి



"అదేమిటి బావా? నిన్న ఆదివారం, ? ఇవ్వాళా ఆదివారం— రేపూ ఆదివారమేనా? మరి పని చెయ్యడం లేదా?

అనుకుంది. కొంచెంసేపుండి సుందరరావు వెళ్ళాడు. తనకు ప్రతిరోజు సావిత్రి కనబడుతుంటే బాగుండునని సుందరరావు అనుకున్నాడు. కొన్నాళ్ళకు సావిత్రి తల్లి యేదో వూరు వెళ్ళింది. తండ్రికి వండి పెట్టటానికి ఇంట్లో వదిలివెళ్ళారు. ఆ సంగతి సుందరరావు కనిపెట్టాడు. సంపాదనకై ప్రతిరోజు తండ్రి పొద్దున్నే వెళ్లేవాడు. ఆ సమయం చూచి సుందరరావు వాళ్ళింటికి వెళ్లి కొంచెంసేపుండి అటునుండి ఆఫీసుకు వెళ్ళేవాడు. రెండుమూడురోజులు గడిచాక అతనికి కొంచెం ధైర్యంవచ్చింది. గట్టిగా అడిగి తెలుసుకుందా మనుకున్నాడు, ఒకరోజు.

సు : "సావిత్రీ నన్ను అపార్థం చేసుకోనంటే ఒక సంగతి అడగనా?

సా : 'అడుగు బావా'

సుం : "అడిగమంటావా? దాపరికం లేకుండా సమాధానం చెప్పాలి సుమా?"

సా : "అసలు అడగండే"

సు : "నీ విచారాని కారణం"?

సావిత్రికి దుఃఖం పొంగి పొరలింది. తట్టుకొని రాని నవ్వు తెప్పించుకొని.

"ఓస్ - ఇంతేనా ?-ఒక సంగతి అడగనా ?

సు : "సరే అడుగు."

సా : "నీవు మనుచరిత్ర చదివావా?"

సు : "ఆ"

సా : "వరూధిని భర్త ప్రవరాఖ్యుడనుకో. ఆమె జీవిత మెలా గడవాలి?"

సు : "మంచి సమస్యే తెచ్చి పెట్టావు. వెంటనే చెప్పలేను."

# ★ పరిత్యక్త ★

సావి :"చూడు బావా-వోడిపొయ్యావు. పెద్దసంఘసంస్కర్తనంటావే? ఇంతేనా!"

సు : "నీవు చెప్పు."

సా : "చెప్పనా! సంఘంలో వరూధిని వెంటనే మంద్రో మాకో పుచ్చుకొని చచ్చిపోవాలి."

సుందరరావు చిన్నబుచ్చుకొని ఆఫీసుటయం అయిందని వెళ్లిపొయ్యాడు. ఆఫీసులో కూడ ఇదే ఆలోచన. "ఈ ప్రస్తావన యెందుకు తెచ్చింది. తన బ్రతుకు అంతేనని అర్థమా" అని విచారపడ్డాడు. బల్లమీద వున్న కాగితాలు అలాగే వున్నాయి. మేనేజరు వచ్చి చీవాట్లు పెట్టాడు. జ్వరంగా ఉందని శలవు పెట్టి ఇంటికి వెళ్ళాడు.

యథాప్రకారంగా మర్నాడు సావిత్రి కోసం వెళ్ళాడు. సావిత్రి యెదురొచ్చి 'ప్రశ్నకు సమాధానం బావా' అంది.

విచారంతో తిరిగి తలవంచుకున్నాడు. సావిత్రి - "ఇదేమిటి బావా - చెప్పకపోతే పోనీలే! నిన్ను మళ్ళీ అడగనులే" అంది. సుందరరావుకు తన సంగతి అర్థమైనట్టుగా గ్రహించింది. "పాపం ఆయన మాత్రం యేం చేస్తాడు" అనుకుంది.

కొన్నాళ్ళకు తల్లీవాళ్ళు తిరిగివచ్చారు. సావిత్రిని రోజు చూడందే వుండలేని స్థితికి వచ్చాడు సుందరరావు. కాని ఇప్పుడు వెళ్ళడ మెలా? ఆమె ఆ స్థితిలోనే వుంది. సహజంగా ఆడవాళు బయటపడరు గనక లోనే కుములుతుంది.

రెండుమూడు రోజులు సుందరరావు కనపడలేదు. గవ్వ లాడుకుంటానని చెప్పి సావిత్రి వాళ్ళింటికి వెళ్ళింది.

ఆనాడు ఆదివారం. సుందరరావు ఇంట్లోనే వున్నాడు. సావిత్రిని చూచేటప్పటికి సుందరరావుకు ప్రాణం లేచివచ్చింది. కాని ఇంటినిండా బలగం. యెలా మాట్లాడటం. ఆ రోజు వీలుపడలే. మర్నాడు సుందరరావు తల్లిని, చెల్లెలునూ వూరికి పంపాడు. ఆ సంగతి తెలియక సావిత్రి వాళ్ళింటికి వచ్చింది. తలుపులు దగ్గరవేసి వున్నాయి. 'అత్తా' అని కేకవేసింది. పలకలేదు.

సుందరరావువచ్చి తలుపు తీశాడు.

"అత్తా వాళ్లేరిబావా?" అంది సావిత్రి.

"వస్తారులే లోపలికిరా అన్నాడు" సుందరరావు.

సావి : "ఆఫీసుకు పోలేదేం బావా?"

సుం : "ఆదివారం కదూ"

సావి : "అదేమిటిబావా! నిన్నా ఆదివారం, ఇవ్వాళ ఆదివారం - రేపూ ఆదివారమేనా? మతి పనిచెయ్యడంలేదా?"

సు : "అంతే" "క్యాలండరు ప్రకారం నిన్న ఆదివారం నీవు వచ్చావు గనక ఇవ్వాళ్ళ ఆదివారం, రేపు వస్తావంటే రేపూ ఆదివారమే"

సా : ఇలా అయితే ఉద్యోగం ఉంటుందా బావా ?"

సు : "పోనీ సావిత్రీ. అదేమిటో-నిన్ను చూడటం - నీతో మాట్లాడటం - నవ్వించడం - నవ్వడం - ఇవే నాకు మహానందం, నీతో గడిపే కొద్ది క్షణాలే నా జీవితంలో ఆనందఘటాలు.

సా : నేను నీతులు చెబుతున్నానను కోనంటే ఒక సంగతి చెప్పనా.

సు : చెప్పు.

సా : ఉంపని పంక్తకొని స్తున్నావేమో?

సు : అబ్బే - అదేం లేదు - నమ్ము నామాట. నిన్ను చూచిం దగ్గరనుంచి - ఈ జీవికి ఆశ ఎలా మొలకెత్తించడమా, అందుకు నేనెలా ఉపకరిస్తానా అనే ఆలోచన తప్ప వేరే యేంలేదు.

సా : యెందుకంత శ్రమనీకు. ఇదివరకే చెప్పానుగా బ్రహ్మతిరంగూడ

---


టెలిగ్రాం: PARIVARTAN

రిజిస్టర్డు నెం. 5025

## రు. 53,250

### అన్ని సరియైన 15 బహుమతులకు పంచిపెట్టబడును

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి అన్సరుకు | రు. | 3550 లు |
| మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి అన్సరుకు | రు. | 950 లు |
| మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి అన్సరుకు | రు. | 90 లు |
| a, b or a, c సరిగానున్న ప్రతి అన్సరుకు | రు. | 20 లు |

| | | | |
|---|---|---|---|
| a | b | | |
| c | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరంలో 6 నుండి 21 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగాగాని ఎటు కూడినను మొత్తం 54 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 25-7-53. ఫలితము 8-8-53

ప్రవేశరుసుము : ఒక ఎంట్రీకి రు. 1/-; 4 ఎంట్రీలుకు రు. 3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టుకు రు. 5/- రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదా కాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. పై బహుమతి మొత్తము రు. 53,250 లు మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును, కాని గ్యారంటీ చేయబడిన బహుమతులు మారవు. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. మేనేజరు తీర్పు ఖాయముగాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రసుకు పంపండి.

గతపోటీ ఫలితం

| | | | |
|---|---|---|---|
| 16 | 12 | 17 | 5 |
| 14 | 10 | 19 | 7 |
| 9 | 15 | 6 | 20 |
| 11 | 13 | 8 | 18 |

మొత్తం 50

**Maya Distributors (43) Regd, Ch. Chowk. Post Box 73A, Delhi**



ఒక గంటలో యౌవ్వనము

## కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0.

మదన మంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్‌స్టోర్సు-పార్కురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్డు

వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి

కాదని - అయినా - నామీద నీకెందుకింత?

సు: అదేమో చెప్పలేను - అలా అయిపోయింది.

సా: ఎవరికిచ్చినారి కోసం, చాల ఆలస్యమైంది వెళ్తా.

సు: మళ్లీ యెప్పుడో.

సా: యేమో! చెప్పలేను. రేపు అత్తగారింటికి వెళ్ళాలట.

సు: "అయ్యో పాపం. ఆడదానికి స్వేచ్ఛ లేదు గదా. గొడ్డు కిచ్చి పెళ్ళి చేసినా కాపురం చెయ్యాలిసిందేగదా. లేకపోతే లోకుల నిందే గదా. కన్న తల్లిదండ్రులు కూడ ధైర్యం చేసి ఇంట్లో వుంచుకోలేరు గదా. ఈ సంఘం యెప్పుడు బాగుపడుతుందిరా బాబూ" అంటూ కుర్చీలో వాలాడు.

మర్నాడు కళ్ళనీళ్ళు కళ్ళన గ్రుక్కుకుని తీసుకొనిపోవడానికి వచ్చిన వారితో సావిత్రి అత్తగారింటికి వెళ్ళింది. అక్కడ తనకు సుఖం లేదని తెలుసు - నరకం అని కూడ తెలుసు - కాని వెళ్లక తప్పిందికాదు.

వెళ్ళిందగ్గరనుంచి నిమిష మొక యుగం లాగ కాలం గడుపుతూ వచ్చింది. ఉపవాసాలు యెక్కువ చెయ్యడంచేత నానాటికీ కృశించిపోసాగింది. బావతో సరసాలాడుతూ గడిపిన ఘడియలు తిరిగి తన జీవితంలో వస్తాయా అనుకుంది. ఇందులో జ్వరం పట్టుకుంది. మందుపుచ్చుకోనందున రోజురోజుకు జ్వరం యెక్కువై టైఫాయిడ్‌లోకి దించింది. తల్లితండ్రులకు తెలిసి ఇంటికి తీసుకొచ్చారు. డాక్టరు చూసి ప్రమాదమని మాచాయగా అన్నాడు. ఇవ్వాళ్ళ రేపు గడిస్తే గాని చెప్పలేనన్నాడు.

సావిత్రికి తను బ్రతకనని అనుకుంది. అదే మంచిదని కూడ సంతోషించింది. బావకు తెలియదేమో - తెలిస్తే వచ్చేవాడే అనుకుంది.

అప్పుడే సుందరావు గదిలోకి వచ్చాడు. ఆ అవస్థలో ఉన్న సావిత్రిని చూడగానే గుండె బ్రద్దలయింది. కాని యేం చేస్తాడు. పొర్లివచ్చే దుఃఖాన్ని అపుకున్నాడు. ఆసుపత్రికి తీసుకొని వెళ్లకూడదా అన్నాడు. వద్దని డాక్టరు సలహా అన్నారు. సావిత్రి సుందరరావువంక చూచింది. అతని అవస్థ గ్రహించింది. కండ్లచూపులతో తన హృదయాన్ని ప్రకటించింది. అటూ, ఇటూ చూచింది. యెవరు లేరు. రహస్యంగా - "బావా!" అని సంబోధించింది. సుందరరావు దగ్గిరికి వచ్చాడు.

"నేను చెప్పలేదే! బ్రహ్మదేవుని చేత కూడా కాదని! వచ్చే జన్మలో కలుద్దాం- విచారపడకు" అంది.

"అమ్మా - నాన్నా" అని పిలిచింది.

ఇంట్లోనుంచి వారిద్దరూ పరుగెత్తివచ్చి మంచం అనుకొని కూర్చున్నారు.

సావిత్రి: "ఒక రహస్యం. నా బ్రతుకు తేలిపోనుంది, కొద్ది క్షణాలలో. చెల్లికి మాత్రం దానికి నచ్చినవాని కిచ్చి పెండ్లి చేసి సుఖపడేటట్టు చూడండి."

ఇంతలో అత్తగారు వచ్చింది. "అత్తయ్యా ఒక మాట" అంది. అమ్మా నాన్న అవతలికి వెళ్లారు. అత్తగారొచ్చి మంచంమీద కూర్చుని "యేమమ్మా" అంది.

సావి: "యేమీలేదత్తయ్యా - నేను పోతున్నాను. నా జీవితమంతా వృధా అయింది. తిరిగి మీ అబ్బాయికి పెళ్లి చేసి ఇంకో జీవి వుసురుపోసుకోకండమ్మా" అని కళ్ళు మూసింది. ఇల్లంతా గొల్లుమన్నారు. ★


మీ అభిమాన వంట పదార్థము —

మరల లభించును

పకావ్ మరల దుకాణములలోనికి వచ్చింది—దీనితో మీ భోజనము
ఎక్కువ రుచిగా తయారుకాగలదు. ఘన స్థితిలో నున్న వంట
పదార్థము పకావ్ యిప్పుడు చపాతీలు లేక రొట్టెలు
పైన రాయుటకు ఎంతో సులువుగా ఉంటుంది.

ప్రభుత్వ నిర్ణీత ప్రమాణములకు పూర్ణ అనుగుణ్యంగా ఉన్నది.
నేడే ఒక టిన్నును కొనుడు.




ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.